# అంచనాల కమిటీ

# (రూల్ 251 - 253)

## కమిటీ నిర్మాణం : (రూల్ 252)

ఈ కమిటీలో పన్నెండుమంది సభ్యులు ఉంటారు. వీరిలో తొమ్మిదిమంది శాసనసభ నుండి ఎన్నుకొనబడినట్టి సభ్యులు, ముగ్గురు శాసనపరిషత్తు నుండి ఎన్నుకొనబడినట్టి సభ్యులునూ ఉంటారు. ఇందుకు సంబంధించి సభాపతి రూపొందించిన నిబంధనల ప్రకారం, సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటుద్వారా దామాషా ప్రాతినిధ్య సూత్రం ప్రకారం వారిని ఎన్నుకుంటారు.

## ఎన్నిక విధానం:

అంచనాల కమిటీకి సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ శాసనసభలో ప్రతిపాదనను చేస్తారు. ప్రతిపాదనను ఆమోదించిన తర్వాత ఈ ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రకటిస్తారు. నామినేషన్లు వేయటానికి, అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించు కోవటానికి, అవసరమైతే ఎన్నిక జరగవలసిన తేదీలను నిర్ణయిస్తూ వివరాలు ఆ ప్రకటనలో తెలియజేస్తారు. నామినేషన్లు అందిన తర్వాత నామినేషన్లను దాఖలు చేసిన అభ్యర్థుల పట్టికను నోటీసు బోర్డులో ఉంచుతారు. నామినేషన్లను దాఖలు చేసిన సభ్యుల సంఖ్య, ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్యకు సమానంగా ఉన్నట్లయితే, అభ్యర్థిత్వపు ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే నామినేషన్లను దాఖలు చేసిన సభ్యులు ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. ఉపసంహరణ గడువు ముగిసిన పిమ్మట ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్యకంటే నామినేషన్లు వేసిన సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్నయెడల, కార్యక్రమంలో నిర్ణయించిన తేదీన ఎన్నిక జరుగుతుంది. ఓట్ల లెక్కింపు ముగిసిన వెంటనే ఫలితాలను ప్రకటిస్తారు.

## అధ్యక్షుని నియామకం :

కమిటీకి ఎన్నికైన సభ్యులలో ఒకరిని సభాపతి ఆ కమిటీకి అధ్యక్షునిగా నియమిస్తారు.

మంత్రి కమిటీలో సభ్యుడిగా ఉండరాదు : మంత్రిని కమిటీ సభ్యుడుగా ఎన్నుకోరాదు. ఏ సభ్యుడైన కమిటీకి ఎన్నిక అయిన తర్వాత మంత్రిగా నియమితమైన యెడల, అట్టి నియామకపు తేదీ నుంచి కమిటీలో ఆయన సభ్యత్వాన్ని కోల్పోతారు.

## పదవీ కాలం:

కమిటీ సభ్యుల పదవీకాలం ఒక సంవత్సరం రాబోవు ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు ముగిసేలోపల కమిటీకి ఎన్నికలు జరపాలి. ఏ పరిస్థితులలోనైనా ఆ విధంగా ఎన్నికలు జరపనియెడల, కొత్త సభ్యులను ఎన్నుకునే వరకు ప్రస్తుత సభ్యులే పదవిలో కొనసాగుతారు.

## కమిటీ విధానం:

అంచనాల కమిటీ, తాను ఉచితమని భావించినట్టి లేక సభ ప్రత్యేకంగా పరిశీలనార్థం పంపినట్టి అంచనాలను పరిశీలిస్తుంది. అంచనాలలో ఇమిడియున్న విధానానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరణలోను, సామర్థ్యంలోను, పరిపాలనా సంస్కరణలను ఎట్టి పొదుపులు, అభివృద్ధిలను చేయవచ్చునో నివేదించుట, పరిపాలనలో సామర్థ్యాన్ని, పొదుపును సాధించటానికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించుట, అంచనాలలో గర్భితమైవున్న విధానాల పరిమితులలో, సొమ్మును సక్రమంగా వ్యయం చేసింది, లేనిది పరిశీలించటం, అంచనాలను ఏ నమూనాలో శాసనసభకు సమర్పించవలసింది సూచించటం కమిటీ విధులు. అంచనాల కమిటీ ఈ క్రింది సమాచారాన్ని ప్రభుత్వ శాఖలనుండి తెప్పిస్తుంది.

(1) ప్రభుత్వ శాఖ వ్యవస్థకు సంబంధించిన వివరాలు దానికి అనుబంధించిన సబార్డినేటు కార్యాలయాలు, దీనికి సంబంధించిన వివరాలు రేఖాపటం రూపంలో సంగ్రహ వివరణతో పేర్కొనాలి.

(2) ఆ శాఖ నిర్వహించే విధులు, దాని అనుబంధ సబార్డినేటు కార్యాలయాలు నిర్వహించే విధులు.

(3) ఏయే వివరాలపై అంచనాలను తయారు చేశారో ఆయా వివరాలను తెల్పు వివరణ.

(4) అంచనాలను ఏ కాలానికి తయారుచేశారో ఆకాలంలో ఆ శాఖ, దాని అనుబంధ సబార్డినేటు కార్యాలయాలలో పని పరిమాణానికి సంబంధించిన గత మూడు సంవత్సరాలలో ఉన్న వివరాలను - సరి చూచుకునే నిమిత్తం ఇవ్వాలి.

(5) శాఖ చేపట్టిన పథకాలు లేక ప్రాజెక్టుల వివరాలు ఆ పథకాల పేర్లు, వివరాలు, వ్యయపు అంచనాలు, అవి పూర్తికాదగు కాలం, రాబడి యేదేని ఉన్న ఆ రాబడి, ఆనాటివరకు జరిగిన అభివృద్ధి వివరణ.

(6) గత మూడు సంవత్సరాలలో అంచనాల ఉపపద్దు ఒక్కొక్కదాని క్రింద వాస్తవంగా అయిన ఖర్చులు.

(7) గత మూడు సంవత్సరాలలో వాస్తవంగా జరిగిన ఖర్చులకు ప్రస్తుత అంచనాలకు మధ్య వ్యత్యాసం యేదైనా ఉన్నచో అందుకు కారణాలు.

(8) శాఖ పనిచేసే తీరుపై ఆ శాఖ యేవేని నివేదికలను యిచ్చిన ఆ నివేదికలు.

(9) కమిటీ కోరిన యేదేని సమాచారం లేక ప్రభుత్వశాఖ ఇచ్చుట అవసరమని భావించిన, ఉచితమని తలచినట్టి సమాచారం కమిటీ తాను పరిశీలిస్తున్న విషయానికి సంబంధించి స్వయంగా చూచి దాని స్థితిని తెలుసుకొనవచ్చును, సంబంధిత అధికారుల నుండి సాక్ష్యాన్ని తీసుకోవచ్చు.

**నివేదిక:**

కమిటీ తన పరిశీలనను పూర్తిచేసి నివేదికను తయారు చేయవచ్చును. ఆ నివేదికలో కమిటీ తన అభిప్రాయాలను సిఫారసులను పొందు పర్చవచ్చు. కమిటీ నివేదికను ఆమోదించిన తర్వాత, నివేదిక ప్రతిని వాస్తవిక అంశాలను సరిచూచుటకు మాత్రమే



సంబంధిత శాఖకు పంపుతారు. కమిటీ నివేదికను ఉభయ సభలకు సమర్పించిన తర్వాత, ఆ నివేదికలోని సిఫారసుల విషయంలో అవసరమైన చర్య తీసుకునే నిమిత్తం నివేదికను ప్రతి సంబంధిత శాఖకు పంపుతారు. ఆ నివేదికలో పొందుపరచిన సిఫారసుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు సంబంధించిన సమాధానాలను కమిటీ పరిశీలించి వాటిపై ఉభయ సభలకు తమ నివేదికను సమర్పిస్తుంది.

**కమిటీలలోని సభ్యులు ప్రయోజనాన్ని తెలుపుట :**

కమిటీ పరిశీలించుచున్న విషయంలో సభ్యునికి వ్యక్తిగతమైన, ఆర్థిక పరమైన, లేదా ప్రత్యక్షమైన ప్రయోజనమున్నప్పుడు సభ్యుడు / సభ్యురాలు అఫిడవిట్ రూపంలో ఆ ప్రయోజనాన్ని కమిటీ చైర్మన్ ద్వారా సభాపతికి తెలపాలి.



15

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

## అంచనాల కమిటీ




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.